మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం
8 సెప్టెంబర్ 2025

పేజీలు : 4

@mvaartanews
www.mivaartanews.com

## యూరియా నిల్వలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో, ఎస్ ఐ.



**కారేపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

సింగరేణి మండల కేంద్రంలోని సహకార సొసైటీ కార్యాలయంలో నిల్వ ఉన్న యూరియా బస్తాలను ఎమ్మార్వో అనంతుల రమేష్ ,ఎస్సై బైరు గోపిలు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు యూరియా నిల్వలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. రైతులందరికీ యూరియా అందుతుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. కార్యక్రమంలో సీవో బొల్లు హనుమంతరావు, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు..

## రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

**– పదిరోజుల్లో మూడోసారి కాంగ్రెస్ గూటికి చేరికలు**

**– తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువా**

**నేలకొండపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:**

నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్‌కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు కుక్కల ఆదాం, కుక్కల హనుమంతరావు, ఎనికే జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు..



## సత్తుపల్లి పట్టణం లో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా..

**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:**

సత్తుపల్లి పట్టణం – కృషి బై పాస్ రోడ్ లో ఇటీవల మరణించిన కీ" శే " లు బెజవాడ గాంధీ కుటుంబ సభ్యులను కలుసుకొని, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాగమయి దయానంద్ బైపాస్ రోడ్ లో ఇటీవల మరణించిన అల్తాఫ్ కుటుంబ సభ్యులను కలుసుకొని, వారిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీచైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు కమల్ పాషా, సుదీర్,సుజాత,హారిక, సత్తుపల్లి పట్టణ,మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు..



## లంబాడీలు ఎస్టీలు కారు అని చెప్పడం సరైనది కాదు....

**– లంబాడీ జే ఏ సి ఖమ్మం.**

**ఖమ్మం సెప్టెంబర్ 07 మీ వార్త:**

ఆదివారం ఖమ్మం జడ్పీ సెంటర్ నందు టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల మీద జరుగుతున్న అసత్య ప్రచారాలు అదేవిధంగా ప్రజా ప్రతినిధులే స్వయంగా సుప్రీంకోర్టులో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తీసేయాలని నోటీసులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించినందున దీనికి నిరసనగా జడ్పీ కార్యాలయం నుండి అంబేద్కర్ స్టాచ్యు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు వర్గాల మధ్య జరుగుతున్నటువంటి విభేదాన్ని చొరవ చూపి వెంటనే సమస్యను పరిష్కరించాలని రెండు వర్గాల మధ్య సమన్వయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము. లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే ST లుగా చలామణి అవుతున్నారు. మీరు ఎస్టీలు కాదని కించపరచడం సరైనది కాదని దీన్ని లంబాడీ జె ఏ సి ముక్తా కంఠంతో ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో బానోత్ కిషన్ నాయక్ సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్యా బిక్షపతి రాతోడ్ ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్ లైవ్ రాష్ట్ర అధ్యక్షులు, రవి రాథోడ్ గిరిజన మోర్చా, మంగ్య నాయక్ టి ఎస్ టి టి ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు,రామ్మూర్తి నాయక్ ఏఐబిఎస్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, తారా దేవి ఏఐబిఎస్ఎస్, సోమ్లా నాయక్ TESTA రాష్ట్ర కార్యదర్శి, వెంకట్రావు TESTA జిల్లా అధ్యక్షులు, హరి అడ్వకేట్, హీరాలాల్ గిరిజన మోర్చా, శోభన్ నాయక్ గిరిజన ఉపాధ్యాయ సంఘం, లక్ష్మణ్ నాయక్, భాస్కయ్య నాయక్, భీముడు నాయక్ సీనియర్ గిరిజన సంఘ నాయకుడు, బద్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు..



## రోడ్డు మరమ్మతులకు 100 కోట్లు కేటాయించాలి





**వెంకటాపురం సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:వెంకటాపురం**

భద్రాచలం ప్రధాన రహదారి మరమ్మత్తులకు రూ.100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. యాకన్నగూడెం నుండి 32 కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర వెంకటాపురం మండల కేంద్రానికి చేరుకుంది. వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్న ఈ యాత్ర ముగింపు సభ స్థానిక అంబేద్కర్ సెంటర్లో జరిగింది. మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినా, గిరిజన ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలపై కనీస శ్రద్ధ చూపలేదని విమర్శించారు. ఇసుక లారీలు వందల టన్నుల బరువుతో రాకపోకలు సాగించడంతో రహదారి ధ్వంసమై ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఇసుక రవాణా ద్వారా ప్రభుత్వానికి కోటికి పైగా ఆదాయం వస్తోందని, కానీ ఆ ఆదాయంలో కొంత కూడా ఏజెన్సీ ప్రాంత రోడ్ల మరమ్మతులకు కేటాయించకపోవడం విడ్డూరమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాడుతుందని, పదవులు సిపిఎంకు ముఖ్యం కావని రంగా రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి బి.రెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను, వంకా రాములు, చారి, జజ్జరి దామోదర్, సాధనపల్లి దేవమణి, పరిశిక రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

## చంద్రగ్రహణంపై అపోహలు, వాస్తవాలు, శాస్త్రీయ అవగాహనపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సదస్సు

**కొత్తగూడెం సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:**



చంద్ర గ్రహణం ఏర్పాటుతున్న నేపథ్యంలో అపోహాలు వాస్తవాలు శాస్త్రీయ అవగాహనపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక చిరుమల్ల ఆశ్రమ పాఠశాలలో సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్ ప్రసంగించారు సదస్సులో వారు మాట్లాడుతూ ఖగోళంలో జరిగే విషయాలు ఎప్పటికీ తెలుసుకోవాలని ఉత్సుకత తో మనిషిని ఎప్పుడూ కలవర పెడుతూనే ఉంటుంది అందులో భాగంగానే సంపూర్ణ చంద్ర సూర్యగ్రహణాలు ఏర్పడతాయనే సందర్భంలో అనేక ప్రాంతాలలో వివిధ రూపాలలో మూఢనమ్మకాలు ప్రజలలో విస్తృతంగా ఏర్పడుతున్నాయి. ఆ క్రమంలోని కీడు, శకునం అనే పేరుతో ప్రజలు తమ ఆదాయాలని ఈ వదంతులకు ఖర్చు పెడుతూ నిజానిజాలు తెలుసుకోకుండా శాస్త్రీయ అవగాహన లేకుండా మరీ మారుమూల ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. సంపూర్ణ చంద్రగ్రహాన్ని ప్రజలందరూ ఖగోళ అద్భుతాలను వీక్షించవచ్చని ఏ రకమైన ప్రమాదాలు లేవని తగిన శాస్త్రీయ అంశాలను జోడిస్తూ విద్యార్థులని చైతన్యం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి రామ్ చందర్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మాదాసు అఖిల్, సిఐటియు నాయకులు కొమరం కాంతారావు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు చర్ప సత్యం తదితరులు పాల్గొన్నారు..

మీ వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక
నిజం నిప్పులాంటింది.. అబద్దం అద్దం లాంటిది
విలేకరులు కావలెను
ప్రముఖ సీనియర్ పాత్రికేయులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల
సారధ్యంలో ఎన్నో సంచలనాత్మక కథనాలకు మారుపేరుగా నిలుస్తున్న
మీ వార్త న్యూస్ డిజిటల్ దినపత్రికను ఆదరించాలని కోరుకుంటున్నాము.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
మీ వార్త దిన పత్రికలో పనిచేయుటకు
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నీతి, నిజాయితీ నిబద్ధత
పనిచేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
93474 59049, 76619 92781

# అంధకారంలో రోడ్డుపై రాత్రి భోజనం చేస్తున్న విద్యార్థులు( ఎం జె పి ఎస్ బాయ్స్ బోనకల్ )



**బోనకల్ సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి నాగరాజు గౌడ్:**బోనకల్ ఎం జె పి ఎస్ ప్రభుత్వ పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు భోజనం పెట్టేందుకు డైనింగ్ హాల్ ఉంది.కానీ శనివారం రాత్రి హాస్టల్ మధ్యలో ఉన్న రోడ్డుపై చాలిచాలని వెలుతురులో హాస్టల్ వార్డెన్ విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దుస్థితని అని తెలిపారు.విద్యార్థులు సంచరించే పరిసర ప్రాంతాల్లో అరకొర వీధి దీపాలు ఉన్నాయని పేర్కొన్నారు.కనీస సౌకర్యాలు లేక దిన దినగండంగా నెట్టుకొస్తున్న విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. ఎం జె పి ఎస్ ప్రభుత్వ పాఠశాల ముందుగా రైల్వే స్టేషన్,ట్రాక్ దగ్గర ఉందని, గతంలో కూడా ఒక విద్యార్థి రైల్వే ట్రాక్ మీదకి వెళ్ళి రైల్వే కరెంట్ హెవీ లైన్ 10000 డబ్ల్యు తీగలు తగిలి ప్రాణాలు కోల్పోయాడని అన్నారు. విద్యార్థుల సంరక్షణను గాలికొదిలేసి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్న పాఠశాల అధికారులు వ్యవహరిస్తున్నారని, కొరవడిన ఉన్నతాధికారుల ఎం జి పి ఎస్ ప్రభుత్వ పాఠశాల ను పర్యవేక్షణ చేయాలని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు మౌలిక వసతులను,సౌకర్యాలను కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నామన్నారు..

## రేషన్ కార్డులలో పేర్లు యాడింగ్ అప్రూవల్ ఇవ్వకుంటే పోరాటమే సీపీఎం.

మూడేళ్లు గడిచిన అందని ఆసరా పింఛనులు”



**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:**ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందని సీపీఎం వేంసూరు మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో కొండ్రు శ్రీను అధ్యక్షతన జరిగిన సీపీఎం శాఖ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రేషన్ కార్డులలో నూతన పేర్లు యాడ్ కోసం దరఖాస్తు చేసి నెలలు గడిచినా జిల్లా అధికారులు అప్రూవల్ ఇవ్వడం లేదని ఇవ్వకుంటే పోరాటం చేస్తామన్నారు.అంతే కాకుండా మూడేళ్ళు నుండి వృద్ధులు,వికలాంగులు,వితంతువులు నూతన ఆసరా పింఛను ల కొరకు దరఖాస్తులు చేసి ఎదురు చూస్తున్న మంజూరు చేసిన పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సీసీ రోడ్లు,సైడ్ డ్రైన్ లు లేక గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయక పల్లెల్లో దోమలు స్వైర్య విహారం చేస్తున్నాయని పారిశు ధ్యం పడకేసిందనీ దీంతో ప్రజలు అనారోగ్యాలకు గురై జేబులు ఖాళీ చేసుకుంటున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు మంజూరు చేయాలని,ఎల్ 1,2 కేటగిరీలో ఉన్న వారందరికీ తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి దొడ్డి సత్యనారాయణ,కేవిఆర్ లు పాల్గొన్నారు..

## దశ దిన కర్మకి హాజరైన బి ఆర్ యస్ పార్టీ జిల్లా నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**ఈరోజు బూర్గంపహాడ్ మొరంపల్లి బంజార గ్రామ పంచాయతీలో గల గంట శోభనచలం దశదినకర్మ కు హాజరై చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన బి ఆర్ యస్ పార్టీ జిల్లా నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి , వారితో పాటు గ్రామ పెద్దలు కైపు కగేందర్ రెడ్డి, బత్తుల రామకొండ రెడ్డి చేతుల పెద్ద వీరాజు, బాల నాగిరెడ్డి, దుగ్గిరెడ్డి బాలనారాయణ రెడ్డి, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, కైపు అంకిరెడ్డి, సందీప్ గ్రామ పెద్దలు, మహిళలు, బంధు మిత్రులు తదితరులు నివాళులు అర్పించారు..

## నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం.



**కారేపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం (నేడు )ఉదయం 12 గంటలకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పొన్నూరు శ్రీనివాసరావు తెలిపారు . కారేపల్లి లో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై చర్చ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులు, ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు..

## గడిపర్తి శ్రీనివాస్ కు పలువురు నాయకులు నివాళి.



**కారేపల్లి: సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**సింగరేణి మండలం మొట్లగూడెం గ్రామం లో కాంట్రాక్టర్ గడిపర్తి శ్రీనివాస్ ఆర్థిక లావాదేవీల విషయంలో మనస్థాపం చెంది, పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆదివారం శ్రీనివాస్ భౌతిక కాయాన్ని పలు పార్టీల నేతలు సందర్శించి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,చింత నిప్పుల చలపతిరావు,వజ్జా రామారావు, సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు, ప్రముఖ వ్యాపారవేత్త కాటేపల్లి నవీన్, ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు , అడపా పుల్లారావు, బి ఆర్ ఎస్ నాయకులు కడియాల రాజు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు..

# రైతులు ఎదుర్కొంటున్న యూరియా, పంటల ధ్వంసం సమస్యలను పరిష్కరించాలి

– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**కొత్తగూడెం సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:తెలంగాణ రైతులు**

ఎదుర్కొంటున్న యూరియా సమస్యను ఫారెస్ట్ అధికారుల పంటల ధ్వంస%శీ% చేసే సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం లో కూలీ లైన్ లో ఎస్కే ఉమర్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఆయన ప్రసంగిస్తూ అదును సమయములో రైతులు సాగు చేసుకుంటున్న పంటలకు యూరియా అంధకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఈ ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు. యూరియా సమస్య వలన అనేకమంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెల్లవారుజాము మూడు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు లైన్ లో నిలబడితే ఒక బస్తా కూడా దొరకడం లేదని ఆయన అన్నారు. యూరియా సమస్యలను రైతుల మధ్య అధికారుల మధ్య గ్రామాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడుతుందని వారు అన్నారు.సీజన్లో సరైన సమయానికి పంటకి యూరియా ఇవ్వకపోవడం వలన పంటలు దెబ్బతిని పరిస్థితి ఉందని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు.పోడు భూముల పేరుతో ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చేతికి వచ్చిన పంటని సర్వనాశనం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ఈ పద్ధతిని వెంటనే మానుకోవాలని ఈ సీజన్ వరకు అవకాశం ఇచ్చి పంట సీజన్ అయిపోయాక రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని వారన్నారు.ఫారెస్ట్ అధికారుల కండ్ల ముందే సాగు చేసుకుని విత్తనాలు వేసుకొని చేతికోచ్చిన నిలువెత్తు పంటను ఫారెస్ట్ అధికారులు కావాలని ధ్వంసం చేస్తున్నారని వారన్నారు.తక్షణమే ఫారెస్ట్ వారు పంటల విధ్వంస చర్యలు మానుకోవాలని ఆయన అన్నారు. ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన పంటలకు,అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు.




ఈ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ గారు డి.ఎఫ్.ఓ చొరవ చూపాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా నాయకులు ఎస్ కే ఉమర్, కుంజ కృష్ణ,మారుతి రాఘవులు,రమేష్,కొండపనేని సత్యనారాయణ,పామర్తి లక్ష్మయ్య, సవాళ్ల ఆదినారాయణ,నాగరాజు, మోటు తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ యువజన సంఘం సమీక్ష సమావేశానికి హన్మకొండ కు బయలు దేరిన మంగపేట మండల కమిటీ.

**మంగపేట సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**ములుగు జిల్లా మంగపేట మండల ఆవిర్భావ దినోత్సవం - 2025 తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (రి.నెం.1033/77) యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవం-2025న నిర్వహించుటకు సమీక్ష సమావేశం తేదీ: 07-09-2025న అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు “జె బి రాజు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య వేదిక నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణం, పబ్లిక్ గార్డెన్, హన్మకొండ “మధుపాక ఎల్లయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 49వ అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని సెప్టెంబర్ 21, 2025న ఘనంగా నిర్వహించుటకు



సమీక్ష సమావేశనికి బయలు దేరిన మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ అంబేద్కర్ ఆశయాల కోసం పని చేస్తాం ఆశయాలను నెరవేరస్తా%శీ% డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం సీనియర్ నాయకులు కర్రీ శ్యామ్ బాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దిగొండ కాంతారావు, మండల



అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, ప్రధానకార్యదర్శి జానపట్ల జయరాజు, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి, కర్రి శ్రీను, కోశాధికారి యాసం హరీష్, నిమ్మగడ్డ ప్రవీణ్, అంబేద్కర్ యువజన సంఘం సమీక్ష సమావేశానికి బయలుదేరిన మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

## కలుపు మందు తాగి వృద్ధుడు మృతి



**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:**సిద్ధారం గ్రామానికి చెందిన మొరంపూడి మాధవరావు వయసు 68 సంవత్సరాల వృద్ధుడు సిద్ధారం గ్రామంలో చిన్న బడ్డీ కొట్టు నడుపుకుంటూ అతను అతని భార్య సరోజిని జీవిస్తున్నారు. మాధవరావు,కి గత నెలలో ఆరోగ్యము సరిగా లేకపోవడంతో హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించడం జరిగింది, నరాల బలహీనత అని చెప్పి మందులు వాడుతున్నారు ఈ క్రమంలో మాధవరావు అనారోగ్యంతో బాధపడుతూ అలా అనారోగ్యంతో బాధపడుతూ, శనివారం అనగా న ఉదయం ఆరు గంటల సమయంలో తన ఇంటి వద్ద ఏదో కలుపు మందు తాగి వాంతులు చేసుకొని ఉండగా అది గమనించిన అతని భార్య సరోజినీ చుట్టుపక్కల వారిని తెలిసి అతన్ని సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయించుచుండగా ఈరోజు మాధవ రావు చనిపోయి నాడు. ఇట్టి విషయమై మాధవరావు, కూతురు గాదే సత్యవాణి ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ, ప్రతాప్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## జియావుద్దీన్ ఆకస్మిక మృతి పట్ల మంత్రి పొంగులేటి సంతాపం



**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి ప్రతినిధి:**తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్.డీ. జియావుద్దీన్ ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతాపం తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన స్పందిస్తూ... ఆశ్రమ పాఠశాలలో హెడ్మాస్టర్‌గా, వార్డెన్‌గా పనిచేసి అనేక మంది ఆదివాసీ విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించారని గుర్తుచేశారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా, ప్రజా ఉద్యమకారుడిగా తనదైన ముద్ర వేశారని మంత్రి పేర్కొన్నారు. జియావుద్దీన్ కుమారుడు, నవతెలంగాణ బ్రాంచ్ మేనేజర్ ఎస్.డీ. జావీద్ సహా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ... భగవంతుడు వారికి ఈ విషాద సమయంలో ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు..

## జీఎస్టీ 2.0 ఎఫెక్ట్: రూ.2 లక్షలు తగ్గిన ఫేమస్ కారు ధర



జీఎస్టీ సమావేశం తరువాత వచ్చిన ప్రతిపాదనలు.. కార్ల రేట్లను తగ్గేలా చేశాయి. సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ అమలులోకి వస్తుంది. ఈ తరుణంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన వాహనాల ధరలు భారీగా తగ్గుతాయని.. కొత్త ధరలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించింది. ప్యాసింజర్ వాహనాలపై జీఎస్టీ తగ్గింపు.. వినియోగదారులకు ప్రయోజనాన్ని కలిగిస్తుంది. దీంతో భారతదేశం అంతటా ఉన్న హ్యుందాయ్ కస్టమర్లు తమకు ఇష్టమైన హ్యుందాయ్ మోడళ్లను మరింత అందుబాటులో ఉన్న ధరలకు కొనుగోలు చేయగలరు. ఈ పండుగ సీజన్‌లో బ్రాండ్ కార్ల సేల్స్ పెరుగుతాయి. ప్యాసింజర్ వాహనాలపై జీఎస్టీ తగ్గించడానికి.. భారత ప్రభుత్వం తీసుకున్న దూరదృష్టితో కూడిన చర్యను మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని.. కోరుతున్నామన్నారు..

## నూతన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్..



**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీవార్త ఆర్ సి:**వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామం లో నూతన పామాయిల్ ఫ్యాక్టరి నిర్మాణ పనులు పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అనంతరం ఫ్యాక్టరీ కాంట్రాక్టర్ తో ఇంజనిర్ తో సంబంధిత అధికారులతో నిర్మాణం పనులు వివరాలు తెలుసుకున్నారు. కాంట్రాక్టర్ తో కల్లూరుగూడెం మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల వారికీ రోజు వారి పని ఉపాధి కల్పించాలి అని సూచించిన. మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రసాద్ రావు, వెంకటేశ్వరరావు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు..

## చిన్నబీరవల్లి మాజీ సర్పంచ్ చంద్రా సరిత,శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందించిన చంద్రా శ్రీనివాసరావు



**బోనకల్ సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి నాగరాజు గౌడ్:** బోనకల్ మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన దీరుపురపు నారాయణ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు.అట్టి కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మానవ దృక్పథంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ వారికి 7000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రా సరిత,శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాటుకోండ రమేష్, బాబు,మెట్టల నరసింహారావు, దీరుపురపు పెద్దఅంజి,దీరుపురపు బుజ్జీ, మాడిపల్లి కృపానందం, సంగెపు సీతారాములు, కొచర్లా జయరాజు,కొచర్లా అచ్చులు,బుంగా నరసింహారావు, బుంగా లింగయ్య, పాగి సైమన్, కాంగ్రెస్ కార్యకర్తలు మాచిబోయిన కోటయ్య, దేవ్ స్వామి, దీరుపురపు కోటయ్య , దిరిపురపు సైదులు, మార్తి సంగయ్య,తెలగపల్లి శంకర్, యూత్ కాంగ్రెస్ సభ్యులు పేరబత్తిని వినయ్, పేరబత్తిని,కృష్ణ, పేరబత్తిని సంసోను, పేరబత్తిని స్వామి, యడవల్లి మల్లి కర్జున్, తొర్లపాటి అశోక్, గత్తం పున్నారావు ,రామరావు, చిన్న సంగయ్య , బీరెల్లి జగదీష్ అభిమానులు పాల్గొన్నారు..

# మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా శానం నిర్మల.





**– మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రావతి**

**మంగపేట సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**మంగపేట మండల నూతన మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఏటురూ నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గీకురు భాగ్య , జిల్లా ఉపాధ్యక్షురాలు కటుకూరి రాధిక సమక్షంలో కాంగ్రెస్ మండల మహిళా నూతన అధ్యక్షురాలుగా శానం నిర్మల, ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రవతిని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శానం నిర్మల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరంలాంటిందని, పేదలకు సన్న బియ్యం,మహిళల సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. త్వరలో మిగిలిన గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దశలవారీగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని శానం నిర్మల అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జయరాం రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధిఅయ్యోరి యానయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు , ప్రచార కమిటీ చైర్మన్ పూజ సురేందర్ బాబు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దంశెట్టి వైకుంఠం, గుట్ట చైర్మన్ ఎర్రంగారి సురేష్, చింత పున్నారావు,బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహారావు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇద్దెతుల్లా, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ ధూళిపాల బాలకృష్ణ, డైరెక్టర్ కొమరం బాలయ్య,కొమరం సారయ్య, యూత్ కాంగ్రెస్ ఎడ్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు...

## బీఈడీ కళాశాలలో మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం అందించి వారి విద్యకు భంగం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం.

**– ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.**





**భద్రాచలం సెప్టెంబర్ 07 మీ వార్త:** బీఈడీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు సమయానుకూలంగా మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం అందించి వారి విద్యకు భంగం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బిఈడి కళాశాల విద్యార్థినిలకు తెలిపారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినిలకు తయారు చేస్తున్న వంటకాలను, చికెన్, కూరగాయలు వండిన ఆహారాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థినిలకు భోజనం అందిస్తున్నది లేనిది, కళాశాలలో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థినిలకు వండిన ఆహారం వేడిగా ఉన్నప్పుడే వడ్డించాలని, విద్యార్థినిలకు వండిన భోజనం సరిగా లేకపోవడంతో మరియు మెనూ ప్రకారం ఈరోజు తప్పనిసరిగా చికెన్ ఉండవలసి ఉండగా చికెన్ సరఫరా లేటుగ అవడంతో చికెన్ సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ను మందలించి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న అన్ని ఇన్స్టిట్యూషన్లలో సమయానుకూలంగా నాణ్యతగా ఉండే చికెన్ సరఫరా చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్లు చికెన్ సరఫరా నాణ్యతగా ఉన్నది లేనిది ఏ టి డి ఓ మానిటరింగ్ చేయాలని, అలాగే వంట చేసే సిబ్బంది వంట విషయంలో అశ్రద్ధ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినందున వెంటనే సిబ్బందిని మార్చివేసి, కొత్తవారిని నియమించాలని ఏ టి డి ఓ కి సూచించారు. వర్షాకాలంలో డార్మెటరీ, డైనింగ్ హాల్ మరియు తరగతి గదులు, టాయిలెట్స్, బాత్రూమ్స్ ఉరుస్తున్నాయని విద్యార్థినిలు పిఓ దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత తొందరగా మరమ్మతులు చేయించాలని ఏఈ ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. విద్యార్థినిలు మీ యొక్క విద్యకు భంగం కలగకుండా చదువుకోవాలని మీకు ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ టి డి వో అశోక్ కుమార్, టి ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో భారత కంపెనీల ఆదాయం 7 శాతం పెరుగుతుంది




ఈ ఆర్థిక సంవత్సరంలో భారత కంపెనీల ఆదాయం 6 నుంచి 7 శాతం పెరగబోతోందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజా రిపోర్ట్ చెబుతోంది. ఇందుకు కారణం గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ రేట్ల తగ్గింపు. దీంతోపాటు ఈ నివేదికలో కీలక విషయాలను ప్రస్తావించింది. అవేంటో ఇక్కడ చూద్దాం.

ప్రముఖ రేటింగ్ సంస్థ క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజాగా కీలక విషయాలను ప్రకటించింది. భారత్‌లో కార్పొరేట్ కంపెనీల ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరం 6-7 శాతం పెరిగే అవకాశముందని తెలిపింది. దీనికి ప్రధాన కారణం వస్తు, సేవల పన్ను రేట్లు తగ్గించడమే. వస్తువుల ధరలు తగ్గితే వినియోగదారులు రిలీఫ్ పొందుతారు, దీంతో కంపెనీలు అమ్మకాలు పెంచుకుంటాయి, ఆ క్రమంలో దేశ ఆదాయం కూడా పెరుగుతుందని వెల్లడించింది.

**వినియోగదారులకు గుడ్ న్యూస్**

జీఎస్టీ తగ్గింపు వల్ల కన్జ్యూమర్ డ్యూరబుల్స్ (ఇలాగే ఫ్రిజ్, టీవీ, ఏసీ వంటివి), ఆటోమొబైల్స్ రంగాల్లో ధరలు తగ్గే అవకాశం ఉందని క్రిసిల్ చెబుతోంది. దీని వల్ల వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా పండుగలు, పెళ్లిళ్ల సీజన్ వస్తుండటంతో ఇది బాగా ఉపయోగపడుతుందని అంచనా.

**కంపెనీలకు లాభాలు**

కంపెనీల ఆదాయం పెరుగుతుందన్నా, లాభాలు మాత్రం పెద్దగా పెరగక పోవచ్చని రిపోర్ట్ చెబుతోంది. కారణం, జీఎస్టీ యాంటీ ప్రాఫిటీరింగ్ నిబంధన. అంటే కంపెనీలు పన్ను తగ్గిన ప్రయోజనాన్ని వినియోగదారులకు మళ్లీ ఇచ్చేలా చూడాలి. అంటే ఆ లాభాన్ని వాళ్ల దగ్గరే పెట్టుకోవద్దని కేంద్రం సూచించింది.

**ఎయిర్ లైన్స్ రంగం**

ఎయిర్ లైన్స్ విషయానికి వస్తే ఎకానమీ క్లాస్ టిక్కెట్లపై జీఎస్టీ రేటు గతం మాదిరిగానే 5 శాతం ఉంది. కానీ బిజినెస్ క్లాస్, ఫస్ట్ క్లాస్ టిక్కెట్లపై 12 శాతం నుంచి 18 శాతానికి పెంచారు. డొమెస్టిక్ ఎయిర్‌లైన్స్ ఆదాయంలో 92 శాతం ఎకానమీ క్లాస్ నుంచే వస్తుంది. కాబట్టి ఈ పెరుగుదల పెద్దగా ప్రభావం చూపదని రిపోర్ట్ చెప్పింది.

**ఆటోమొబైల్ రంగం**

ఇంజిన్ సామర్థ్యం 350 సీసీకి లోపల ఉన్న ద్విచక్ర వాహనాలపై జీఎస్టీ తగ్గడంతో (ఇవి మార్కెట్‌లో దాదాపు 90 శాతం ఉంటాయి), వీటి ధరలు తగ్గి అమ్మకాలు పెరగొచ్చని అంచనా.

**వ్యవసాయ రంగం**

వ్యవసాయ రంగానికి సంబంధించి జీఎస్టీ తగ్గితే వ్యాపారం మరింత సులభంగా కొనసాగుతుంది. ఇది కొన్ని సబ్‌సెక్టర్లు, గ్రామీణ మార్కెట్లలో డిమాండ్ పెరగడానికీ అవకాశం ఉంటుంది.

**నిర్మాణ రంగం**

సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్స్‌పై జీఎస్టీ తగ్గింది. దీని వల్ల బిల్డింగ్ ఖర్చులు తగ్గుతాయి. ఫలితంగా, మధ్యతరగతి కుటుంబాలు తమ డ్రీమ్ హౌస్‌కి కొంచెం ఎక్కువ సౌకర్యాలు కలిపే అవకాశం ఉంది.

**హోటల్ రంగం**

రూ. 7,500 లోపు హోటల్ గదులపై జీఎస్టీ రేటు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. ఇది హోటల్, ట్రావెల్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలకు ఊరటనిస్తుందని చెప్పవచ్చు. మొత్తానికి జీఎస్టీ మార్పులు అన్ని రంగాల మీద సానుకూల ప్రభావం చూపుతాయని క్రిసిల్ రిపోర్ట్ చెబుతోంది. వినియోగదారులకు రిలీఫ్, కంపెనీలకు అవకాశంగా మారనుంది.

## పీటర్, ప్రమీల దంపతులు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శం

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**– ప్రమీల అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించిన**

**– జిల్లా సిపిఐ నేత సాబీర్ పాషా**



**కొత్తగూడెం సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:**సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు , ప్రజల మధ్య సోదరభావాన్ని నింపేందుకు యేసుక్రీస్తు బోధనలను ప్రచారం చేస్తూ తమవంతు కృషిని కొనసాగించిన దివంగతులు కోరి జాన్ పీటర్, జయ ప్రమీలాలు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శమని, నేటితరం వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం ఏరియా వన్నందాస్ గడ్డకు చెందిన చర్చి కమిటీ మాజీ నాయకుడు, జాన్ పీటర్ సతీమణి, చర్చి స్త్రీలమైత్రం సంఘం నాయకురాలు జయ ప్రమీల (60) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. మృతదేహాన్ని సందర్శించిన అయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతమయాత్రలో 'కాఫిన్'ను మోసి వారి కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యాన్ని చాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కమ్యూనిస్టుని పీటర్ కుటుంబం ఆదరించేవారని, ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించేవారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీనివాస్, ఎస్ వి రామారావు, తొగరు నరేంద్ర కుమార్, ఆది మల్లయ్య, కడారి మల్లేష్ తదితరులు వున్నారు..

## లక్ష్మీదేవి పల్లి మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా





**కొత్తగూడెం సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:**శేషగిరి భవన్ లో ఈ రోజు ఆదివారం నాడు లక్ష్మీదేవి పల్లి మండల సీపీఐ కార్యవర్గం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల లో పార్టీ నీ మరింత బలపితం చేయాలి. అని మన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో కి తీసుకొని వెళ్ళాలి అని కోరారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి అని మండలంలోని అన్ని స్థానాల్లో పోటీ చేసి సాధ్యమేనాన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి డిటి లక్ష్మీపతి మండల సహాయ కార్యదర్శి నువ్వు నావత్ గోవింద్ సిపిఐ నాయకులు కంఠం శ్రీనివాసరావు కర్షక రత్నకుమారి ఉపేందర్ జలీల్ పాషా రాము సభవ త్రవి సెంటర్ సత్యనారాయణ పారిపర్తి రాజు బైక్ కృష్ణ వెంకట్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు..

## గణపతి లడ్డు పాటలో పోటీపడి స్వాధీన పరచుకున్న తమ్మిశెట్టి దంపతులు



**కొత్తగూడెం సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో గల సుజాతనగర్ మండలం 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీలో నున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపాన ఏర్పాటు చేసిన శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం శనివారం నిమజ్జనంతో ముగిసిపోయినది, అత్యంత వైభవోపేతంగా గత 11 రోజులు స్వామివారి పూజా కాంకర్యాలు ఘనంగా నిర్వహిస్తూ స్వామివారి చేతిలో పెట్టిన లడ్డును 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ ప్రజలు దోత్సాహంగా లడ్డు వేలంపాటలో పాల్గొని లడ్డూను స్వాధీన పరుచుకోవడానికి ఎంతో చొరవ చూపారు 116 లతో మొదలైన లడ్డుపాట ఇదే ప్రాంతానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు తమ్మిశెట్టి అశోక్ వార్డు కౌన్సిలర్ నాగమణి దంపతులు ఏడు వేల ఐదు వందల రూపాయలకు పాడి లడ్డును స్వాధీన పరుచుకున్నారు, తమ్మిశెట్టి దంపతులు ఈ ప్రాంతంలో స్వయంభుగా వెలసిన సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మించి, రెండు సంవత్సరాలకు ఓసారి ఎంతో ఘనంగా అమ్మవార్లకు కార్యక్రమాల్ని ఊరేగింపులను నిర్వహిస్తూ వారి ఆశీస్సులతో ఎదిగిన వీరు శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి లడ్డూను స్వాధీనపరచుకోనీ తన మిత్రులకు బందులకు లడ్డు ప్రసాదం అందించడం అభినందనీయం...

## ఆసియా కప్ జట్టులో నో ప్లేస్.. సత్తా చాటిన యశస్వి జైస్వాల్



ఆసియా కప్ 2025 ప్రధాన జట్టులో (స్టాండ్‌బైగా ఎంపిక) చోటు దక్కించుకోలేకపోయిన టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ దులీప్ ట్రోఫీలో సత్తా చాటాడు. ఈ టోర్నీలో వెస్ట్ జోన్‌కు ఆడుతున్న జైస్వాల్.. సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో రాణించాడు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనా (4).. సెకెండ్ ఇన్నింగ్స్‌లో మెరుపు అర్ధ సెంచరీతో (70 బంతుల్లో 64బీ 3 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరిశాడు. రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ రాణించినా అతని జట్టు చేతుల్లో నుంచి మ్యాచ్ జారిపోయేలా కనిపిస్తుంది. సెంట్రల్ జోన్ బ్యాటర్లు అద్భుతంగా బ్యాటింగ్ చేసి తొలి ఇన్నింగ్స్ లీడ్ సాధించారు.



# ‘సైమా ’లో సత్తా చాటిన ‘కమిటీ కుర్రోళ్లు’

‘సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025’(సైమా) లో ‘కమిటీ కుర్రోళ్లు’ సినిమా సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ యాక్టర్ గా సందీప్ సరోజ్ కి సైమా అవార్డు వచ్చింది. నిర్మాతగా తొలి ఫీచర్ ఫిల్మ్‌తోనే నిహారిక టాలీవుడ్‌లో ఓ హిస్టరీని క్రియేట్ చేసినట్టు అయింది. ఈ మూవీకి యదు వంశీ డైరెక్టర్‌గా, ఎదురురోలు రాజు సినిమాటోగ్రఫర్‌గా, అనుదీప్ దేవ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించిన ఈ చిత్రం గతేడాది ఆగస్ట్‌లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ. 24.5 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. దీంతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక? అవార్డులను సొంతం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ‘కమిటీ కుర్రోళ్ళు’ చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా, దర్శకుడు యధు వంశీకి ఉత్తమ తొలి దర్శకుడిగా అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా గామా అవార్డుల్లోనూ ‘కమిటీ కుర్రోళ్లు’ సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ డైరెక్టర్‌గా యదు వంశీకి గామా అవార్డులు వచ్చాయి.

# హాట్ హాట్‌గా జూనియర్ ఐశ్వర్యారాయ్..

## స్నేహ ఉల్లాల్ మళ్లీ వచ్చేసింది..!



ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఒమన్ సుందరి స్నేహ ఉల్లాల్. మెస్మరైజింగ్ లుక్, మెరిసే కళ్లతో జూనియర్ ఐశ్వర్యారాయ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ పలు తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగులో చివరగా 2013లో యాక్షన్ 3డీ మూవీలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీ సినిమాలతో బిజీగా ఉంది. అయితే చాలా కాలంగా టాలీవుడ్‌లో కనిపించని ఈ బ్యూటీ తాజాగా బికినీలో అందాలు ఆరబోస్తూ నెట్టింట పోస్ట్ చేసిన ఫొటోలు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ బికినీలో హాట్ హాట్‌గా హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. పిల్లి కళ్ల సుందరి స్నేహ ఉల్లాల్ డార్క్‌షేడ్స్‌లో మెస్మరైజ్ చేస్తూ నెటిజన్లు, కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తోంది. మియావ్ (పిల్లి కూత).. అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. అందాల హద్దులు చెరిపేసిన ఈ బ్యూటీ మరి తెలుగులో ఏదైనా సినిమా అనౌన్స్‌మెంట్ చేయనుందా..? ఏంటి అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.



## హాట్ హాట్‌గా జూనియర్ ఐశ్వర్యారాయ్.. స్నేహ ఉల్లాల్ మళ్లీ వచ్చేసింది..!

ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఒమన్ సుందరి స్నేహ ఉల్లాల్. మెస్మరైజింగ్ లుక్, మెరిసే కళ్లతో జూనియర్ ఐశ్వర్యారాయ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ పలు తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగులో చివరగా 2013లో యాక్షన్ 3డీ మూవీలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీ సినిమాలతో బిజీగా ఉంది. అయితే చాలా కాలంగా టాలీవుడ్‌లో కనిపించని ఈ బ్యూటీ తాజాగా బికినీలో అందాలు ఆరబోస్తూ నెట్టింట పోస్ట్ చేసిన ఫొటోలు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ బికినీలో హాట్ హాట్‌గా హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. పిల్లి కళ్ల సుందరి స్నేహ ఉల్లాల్ డార్క్‌షేడ్స్‌లో మెస్మరైజ్ చేస్తూ నెటిజన్లు, కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తోంది. మియావ్ (పిల్లి కూత).. అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. అందాల హద్దులు చెరిపేసిన ఈ బ్యూటీ మరి తెలుగులో ఏదైనా సినిమా అనౌన్స్‌మెంట్ చేయనుందా..? ఏంటి అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.

## స్వాతిముత్యం డైరెక్టర్‌తో సంతోష్ శోభన్ కామెడీ ఎంటర్‌టైనర్



గోల్కొండ హైస్కూల్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై లీడ్ రోల్‌లో డెబ్యూ ఇచ్చి అందరినీ సర్‌ప్రైజ్ చేశాడు సంతోష్ శోభన్. కొత్తదనంతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకులకు వినోదాన్ని అందించే ప్రయత్నంలో ఎప్పుడూ ముందుంటాడు సంతోష్ శోభన్. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నా సంతోష్ శోభన్‌కు ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం పడటం లేదు. ఇదిలా ఉంటే ఈ యంగ్ యాక్టర్ స్వాతిముత్యం ఫేం లక్ష్మణ్ కే కృష్ణ డైరెక్షన్‌లో సినిమాకు సంతకం చేశాడు. లక్ష్మణ్ కే కృష్ణ చాలా రోజులకు సంతోష్ శోభన్‌కు సెట్టయ్యే కథాంశంతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడట. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈ ప్రాజెక్ట్ వచ్చే నెలలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రాన్ని 2026 వేసవిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతుందట. బెల్లంకొండ గణేశ్‌ను పరిచయం చేస్తూ తెరకెక్కించిన స్వాతిముత్యం విక్కీ డోనర్ లైన్‌లో సాగుతూ ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సపోర్ట్‌తో సినిమా చాలా మంది ప్రేక్షకులకు రీచ్ అవ్వగా.. భావోద్వేగపూరిత అంశాలను హ్యాండిల్ చేయడంలో లక్ష్మణ్ కే కృష్ణ సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. కాగా ఇదిలా ఉంటే సంతోష్ శోభన్ ఇప్పటికే మూడు సినిమాలను లైన్‌లో పెట్టాడు. కపుల్ ఫ్రెండ్లీ, జోరుగా హుషారుగా షికారు పోదామా సినిమాలతోపాటు మరో ప్రాజెక్ట్‌ను కూడా ఓకే చేశాడు.

# తమిళం, మలయాళ విజేతలు వీళ్లే!



దుబాయ్ వేదికగా ‘సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్’ (సైమా) వేడుక ఘనంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు తమిళ, మలయాళ చిత్రాలకు అవార్డులు అందజేశారు నిర్వాహకులు. కోలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా అమరన్, మలయాళం నుంచి ఉత్తమ చిత్రంగా ‘మంజుమ్మల్ బాయ్స్’ ఎన్నికయ్యాయి. ఇక తమిళ్‌లో ఉత్తమ నటి అవార్డ్‌ను అమరన్‌కు గాను సాయి పల్లవికి లభించింది. ఉత్తమ నటుడిగా ‘పృథ్వీరాజ్ సుకుమారన్’ (ది గోట్ లైఫ్) నిలిచాడు. తమిళంలో అమరన్, మహారాజా, లబ్బర్ పందు చిత్రాలకు, మలయాళంలో ది గోట్ లైఫ్ చిత్రానికి అత్యధిక అవార్డులు వచ్చాయి.

‘సైమా’ విజేతలు (కోలీవుడ్)

ఉత్తమ చిత్రం : అమరన్

ఉత్తమ దర్శకుడు: రాజ్ కుమార్ పెరియసామి(అమరన్)

ఉత్తమ నటి : సాయి పల్లవి(అమరన్)

ఉత్తమ విలన్ : అనురాగ్ కశ్యప్(మహారాజా)

ఉత్తమ సంగీత దర్శకుడు : జీవీ ప్రకాశ్ (అమరన్)

ఉత్తమ కమెడియన్ : బల శరవణన్(లబ్బర్ పందు)

ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : కార్తి (మెయ్యజగన్)

ఉత్తమ నటి(క్రిటిక్స్): దుషారా విజయన్ (రాయన్)

ఉత్తమ దర్శకుడు(క్రిటిక్స్): నిథిలన్ సామినాథన్(మహారాజ)

ఉత్తమ నూతన దర్శకుడు: తమిళరాసన్(లబ్బర్ పందు)

‘సైమా’ విజేతలు (మాలీవుడ్)

ఉత్తమ చిత్రం : మంజుమ్మల్ బాయ్స్’

ఉత్తమ దర్శకుడు: బ్లెస్సీ (ది గోట్ లైఫ్)

ఉత్తమ నటి : ఊర్వశి(ఉళ్లోళుక్కు)

ఉత్తమ విలన్ : జగదీష్(మార్కో)

ఉత్తమ సంగీత దర్శకుడు : దిబు నినన్ థామస్(ఏఆర్ఎం)

ఉత్తమ కమెడియన్ : శ్యామ్ మోహన్(ప్రేమలు)

ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : ఉన్ని ముకుందన్(మార్కో)

ఉత్తమ నూతన దర్శకుడు: జోబూ జార్జ్(పని)

ఉత్తమ నూతన నటుడు(క్రిటిక్స్) : కేఆర్ గోకుల్(ది గోట్ లైఫ్)